## బీరప్ప జాతరకు మంత్రి దామోదర హాజరు



మంత్రి దామోదర రాజనర్సింహను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

రేగోడ్, ఏప్రిల్ 22: మండలంలోని లింగంపల్లి గ్రామంలో బీరప్ప స్వామి జాతరకు వైద్యారోగ్య, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర రాజనర్సింహ సోమవారం హాజరయ్యారు. అనంతరం మర్పల్లిలోని హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు ఎం.కిషన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దిగంబర్ రావు, జడ్పీటీసీ యాదగిరి, కో ఆప్షన్ సభ్యుడు చోటుమియా, మాజీ జడ్పీటీసీ రాజేందర్ పాటిల్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ శ్యాంరావు కులకర్ణి, నాయకులు శివాజీరావు, ప్రదీప్ పాటిల్, ప్రభాకర్, మాణిక్యం, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శీతలాదేవి మడలేశ్వర కల్యాణం



శీతలాదేవి మడలేశ్వర కల్యాణంలో మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, నాయకులు

నిజాంపేట, ఏప్రిల్ 22: మండలంలోని చల్మెడలో నిర్మించిన శీతలాదేవి మడలేశ్వర ఆలయ ఉత్సవాలను రజక సంఘం సభ్యులు ఘనంగా నిర్వహిస్తున్నారు. సోమవారం నిర్వహించిన శీతలాదేవి మడలేశ్వర కల్యాణానికి మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి హాజరయ్యారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ బాల్‌రెడ్డి, రైతుబంధు సమితి జిల్లా డైరెక్టర్ భాస్కర్‌రావు, ఆలయ మాజీ చైర్మన్ మహేశ్, నాయకులు కిష్టాగౌడ్, దుర్గయ్య, రజక సంఘం సభ్యులు చంద్రం, రాజయ్య, బాలెల్లయ్య, భైరయ్య, ముత్తయ్య, నర్సింహులు, వెంకయ్య, సురేశ్, స్వామి, తిరుమలయ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికే ప్రజావాణి: ఎస్పీ



ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ బాలస్వామి

మెదక్, ఏప్రిల్ 22 (నమస్తే తెలంగాణ): సమస్యల పరిష్కారానికే ప్రజావాణి నిర్వహిస్తున్నట్టు ఎస్పీ డాక్టర్ బాలస్వామి తెలిపారు. సోమవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించారు. ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం.. తన ఇంటి ముందు నుంచి స్థలం ఇవ్వాలని, తన పొలంలో 10 ఫీట్ల భూమి వదలాలని కొందరు వ్యక్తులు తమపై దాడి చేశారని కౌడిపల్లి మండలం నాగ్సాన్‌పల్లి గ్రామానికి చెందిన హన్మయిపేట మల్లేశం ఎస్పీకి ఫిర్యాదు చేశారు. తనను తన అన్న, వదిన, కొడుకు, కోడలు ఇంటి నుంచి వెళ్లగొట్టారని, వారితో ప్రాణహాని ఉన్నదని మెదక్‌కు చెందిన అనసూయ ఫిర్యాదు చేసింది. చట్టప్రకారం ఫిర్యాదుదారులకు న్యాయం చేయమని మెదక్ పట్టణ సీఐకి సూచించారు.

## జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభం



జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ గ్రేసీబాయి

పెద్దశంకరంపేట, ఏప్రిల్ 22: రాష్ట్ర ప్రభుత్వం జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసిందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ గ్రేసీబాయి అన్నారు. సోమవారం పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జొన్నలను దళారులకు కాకుండా, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోనే విక్రయించాలన్నారు. కార్యక్రమంలో సీఈవో రవీందర్, ఏఈవో స్వాతి, ఆర్ఐ శరనప్ప తదితరులుపాల్గొన్నారు.

## రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ డైరెక్టర్‌ను కలిసిన టీఎన్జీవోలు



పశుగణాభివృద్ధి సంస్థ డైరెక్టర్ రాంచందర్‌ను కలిసిన టీఎన్జీవో నాయకులు

మెదక్, ఏప్రిల్ 22 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర పశు గణాభివృద్ధి సంస్థ డైరెక్టర్ రామచందర్‌ను స్థానిక కార్యాలయంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నరేందర్ ఆధ్వర్యంలో సోమవారం సన్మానించారు. గోపాలమిత్ర సమీక్షా సమావేశానికి విచ్చేసిన ఆయనతో కలిసి 317 జీవోతో నష్టపోయిన శాఖ ఉద్యోగుల గురించి చర్చించారు. ఆయనతో జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ ఫజలుద్దీన్, సంయుక్త కార్యదర్శి శివాజీ, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గోపాల్, లింగమూర్తి, కోశాధికారి రాకేశ్, జిల్లా వెటర్నరీ అధికారి వెంకటయ్య ఉన్నారు.

## హనుమాన్ నామస్మరణతో మార్మోగిన మెదక్



హనుమాన్ జన్మోత్సవ ర్యాలీ

మెదక్ మున్సిపాలిటీ, ఏప్రిల్ 22: హనుమాన్ నామస్మరణతో మెదక్ పట్టణం మార్మోగింది. మంగళవారం హనుమాన్ జయంతిని పురస్కరించుకుని బజరంగ్‌దళ్, వీహెచ్‌పీ ఆధ్వర్యంలో సోమవారం వందలాది మంది భక్తులు కొదండ రామాలయం నుంచి హనుమాన్, శ్రీరాముడి ఉత్సవ విగ్రహాలను రాందాస్ చౌరస్తా, జెఎన్ రోడ్, శివ్వబెల్లయ్య చౌరస్తా, పెద్ద బజార్, పిట్లంబేష్, ఫతేనగర్, పోస్టాఫీస్ చౌరస్తాల మీదుగా ఊరేగించారు. పట్టణ సీఐ దిలీప్‌కుమార్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో బీజేపీ నా యకుడు నందారెడ్డి, జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, బీజేవైఎమ్ జిల్లా అధ్యక్షుడు సతీశ్, సునీల్, బండి వెంకటేశం, సత్యనారాయణ, విజయ్, నాగరాజు, కృష్ణ పాల్గొన్నారు.

# బీజేపీ, కాంగ్రెస్‌లు.. భాయ్‌భాయ్

- రెండింటితో తెలంగాణకు అన్యాయమే
- కాంగ్రెస్ పాలనపై తక్కువ కాలంలోనే అసంతృప్తి
- తెలంగాణకు రక్ష బీఆర్‌ఎస్ పార్టీయే
- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి



మాసాయిపేట రుక్మిణీపాండురంగస్వామి దేవాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి



వెల్దుర్తి మండలంలోని రామంతాపూర్‌తండాలో మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

వెల్దుర్తి, ఏప్రిల్ 22: బీజేపీ, కాంగ్రెస్‌లు రెండు ఒక్కటేనని, అవి బడేభాయ్.. చోటేభాయ్ పార్టీలని, వాటితో రాష్ట్రానికి అన్యాయం తప్ప, ఉపయోగంలేదని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. ఎంపీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి గెలుపు కోసం నియోజకవర్గంలోని మాసాయిపేట మండలంలో సోమవారం ప్రచారం చేశారు. మాసాయిపేటలోని సాయిబాబా, రుక్మిణీపాండురంగస్వామి, రామంతాపూర్ ఎల్లమ్మ, దర్గా, రామంతాపూర్ తండాలోని సేవాలాల్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చడంతో పాటు వ్యవసాయాన్ని ప్రైవేటీకరణ చేసి, వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ వ్యవస్థలకు అప్పగించి, అన్నదాతలను రోడ్డు పాలు చేస్తారన్నారు. రాజ్యాంగాన్ని తమకు అనుకూలంగా మార్చుకుని ఇష్టారీతిగా దోపిడీకి పాల్పడతారని మండిపడ్డారు.

### కాంగ్రెస్ వస్తే కబ్జాలు, కుంభకోణాలు

కాంగ్రెస్ వస్తే అక్రమాలు, కబ్జాలు, కుంభకోణాలు జరుగుతాయన్నారు. పదేండ్ల బీఆర్‌ఎస్ పాలనలో కేసీఆర్ ఆధ్వర్యంలోని ప్రభుత్వం అన్నివర్గాలకు న్యాయం చేస్తూ, అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలు చెప్పి, ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. హామీల తేదీలు మార్చుతూ, తమను ప్రజలు నమ్మడం లేదని, ఎక్కడికి వెళితే అక్కడి దేవుళ్లపై ప్రమాణాలు చేస్తున్నారన్నారు. కేసీఆర్, రేవంత్‌రెడ్డిల పాలనకు ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. డిసెంబర్ 9న ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రుణమాఫీతో పాటు పలు హామీలను అమలుచేస్తామని చెప్పిన రేవంత్‌రెడ్డి, మాట మార్చి ఆగస్టు 15 అంటున్నారన్నారు. బీఆర్‌ఎస్ పాలనలో గుంట భూమి ఎండలేదని, రైతు ఆత్మహత్యలు లేవని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత మొదటి పంటనే ఎండబెట్టిందన్నారు. ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి పటాన్‌చెర్వు నియోజకవర్గంలో నివాసం ఉంటున్నారని, ఎన్నో ఏండ్లు అధికారిగా సేవలు అందించారన్నారు. మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని కొందరు వ్యాపారులు, నాయకులు తమ స్వార్థం కోసం ఆస్తులు కాపాడుకోవడం కోసం తప్పుదోవపట్టించి, కాంగ్రెస్‌లో చేరేలా చేశారన్నారు. ప్రచారంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, జిల్లా కోఆప్షన్ సభ్యుడు మన్సూర్, మాసాయిపేట, వెల్దుర్తి మండలాల బీఆర్‌ఎస్ అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, శివ్వంపేట ఎంపీపీ హరికృష్ణ, నాయకులు నాగరాజు, దుర్గాస్వామి, బాలేశ్, శ్రీనునాయక్, మోహన్‌రెడ్డి, పడిగె నర్సింలు, ప్రతాప్‌రెడ్డి, కృష్ణాగౌడ్, అశోక్‌రెడ్డి, అశోక్‌గౌడ్, శ్రీనివాస్, లింగం, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

### పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే

చిలిపిచెడ్(కొల్చారం), ఏప్రిల్ 22: కొల్చారం మండలంలోని పొత్తంశెట్టిపల్లి గ్రామంలో సోమవారం పెద్దమ్మ తల్లి ఉత్సవాల్లో ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. మాజీ సర్పంచ్ సునీతా వెంకట్‌గౌడ్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

## మెదక్‌లో బీఆర్‌ఎస్ విజయం తథ్యం

### మెదక్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి



అక్కన్నపేటలో బీఆర్‌ఎస్ కార్యకర్తలతో మాట్లాడుతున్న తిరుపతిరెడ్డి

రామాయంపేట, ఏప్రిల్ 22: ఎంపీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ విజయం పక్కా అని మెదక్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని అక్కన్నపేట గ్రామంలోని బీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ ఎంపీగా వెంకట్రామిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ప్రస్తుత ప్రభుత్వం బీఆర్‌ఎస్ కార్యకర్తలపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నదన్నారు. కార్యక్రమంలో పరిశీలకుడు శ్రీహరి యాదవ్, పురపాలిక చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, ఏఎంసీ మాజీ చైర్మన్ సరాఫ్ యాదగిరి, పీఏసీఎస్ చైర్మన్ బాదె చంద్రం, పట్టణాధ్యక్షుడు గజవాడ నాగరాజు, అక్కన్నపేట గ్రామ అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఎంపీగా వెంకట్రామిరెడ్డి గెలుపు ఖాయం

### - మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి

చిన్నశంకరంపేట, ఏప్రిల్ 22: బీఆర్‌ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి గెలుపు ఖాయమని మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం ఆయన చిన్నశంకరంపేటలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ 420 హామీలిచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. ఇచ్చిన హామీలు ఏ ఒక్కటీ నెరవేర్చలేదన్నారు. రైతులకు రెండు లక్షల రుణ మాఫీ, మహిళలకు నెలకు రూ.2500 పథకం ఏమైందని ప్రశ్నించారు. ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత ఏర్పడిందన్నారు. కేంద్రంలో తొమ్మిదేండ్లు బీజేపీ అధికారంలో ఉండి ప్రజలకు ఏంచేసిందని ప్రశ్నించారు. అందుకే ప్రజలంతా బీఆర్‌ఎస్ పార్టీ వైపు చూస్తున్నారన్నారు. వెంకట్రామిరెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందడం ఖాయమన్నారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ కుమార్‌గౌడ్, మజీ ఎంపీటీసీ హేమ వెంకటేశం, నాయకులు హేమచంద్రం, లతీఫ్ తదితరులున్నారు.

## మెదక్‌లో బీఆర్‌ఎస్ సత్తా చాటుతుంది



సమావేశంలో పాల్గొన్న బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు

మనోహరాబాద్, ఏప్రిల్ 22: మెదక్ బీఆర్‌ఎస్ పార్టీకి కంచుకోటని, ఈ ఎన్నికల్లో పార్టీ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని అఖండ మెజార్టీతో గెలుపించుకుని, తమ సత్తా చాటుతామని పార్టీ నాయకుడు ర్యాకల శేఖర్‌గౌడ్ అన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు పురం మహేశ్ ముదిరాజ్ అధ్యక్షతన బూత్ కమిటీలను ఎంపిక చేశారు. కాంగ్రెస్, బీజేపీలకు రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం రాదని దుయ్యబట్టారు. మనోహరాబాద్ మండలం నుంచి మెజార్టీ తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో నాయకులు పురం రవి ముదిరాజ్, వెంకట్‌గౌడ్, భిక్షపతి, మహేందర్‌గౌడ్, సాయిరాం, బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నిందితులను కఠినంగా శిక్షించాలి



అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న భీంరావు

రామాయంపేట, ఏప్రిల్ 22: అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని రాష్ట్ర అంబేద్కర్ సేవా సమితి ఇన్‌చార్జి భూంపల్లి భీంరావు డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని ఆర్. వెంకటాపూర్‌లో అంబేద్కర్‌కు నివాళులర్పించారు. ఆయనతో రామస్వామి, బండారి కిషన్, ప్రభాకర్, కిషన్, కృష్ణ, వినీత్, పోచయ్య, కిషన్ వంశీ, సందీప్, మహేందర్, దుర్గయ్య, ఎల్లయ్య, వినయ్, శివరాజు, నర్సింహులు ఉన్నారు.

## విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

చిన్నశంకరంపేట, ఏప్రిల్ 22: రాష్ట్రీయ బాల సంస్థ ఆధ్వర్యంలో అంధత్వ నివారణకోసం విద్యార్థులకు సోమవారం కంటి పరీక్షలు చేశారు. అనంతరం అవసరమైన వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ వీర్‌కుమార్, వార్డెన్ సత్యనారాయణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో ప్రీస్కూల్ డే

వెల్దుర్తి, ఏప్రిల్ 22: అంగన్‌వాడీ కేంద్రాలకు పిల్లలను పంపించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వరలక్ష్మి అన్నారు. వెల్దుర్తి పంచాయతీలోని శేరీల గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం ప్రీస్కూల్‌డే నిర్వహించారు. విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ టోపీలతో పాటు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో టీచర్ వెంకటేశం, అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు.





నామినేషన్లు వేస్తున్న అభ్యర్థులు

## నాలుగో రోజు ఏడు నామినేషన్లు

### 7 సెగ్మెంట్లలో 1619 వయోవృద్ధులు, 9505 దివ్యాంగులకు ఫారం-12(D) పంపిణీ

మెదక్, ఏప్రిల్ 22 (నమస్తే తెలంగాణ): పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సోమవారం ఏడుగురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాహుల్‌రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాజ్య సమితి నుంచి తుపాకుల మురళీకాంత్, ఇండియా ప్రజా బంధు పార్టీ నుంచి మైసాగారి సునీల్, ఇండిపెండెంట్లుగా తుమ్మలపల్లి పృథ్వీరాజ్, డి.శ్రీశైలం, వరికోలు శ్రీనివాస్, ఎడ్ల కుమార్, కె.లక్ష్మీనారాయణ నామినేషన్లు వేశారు.

### వారికి ఇంటి నుంచే ఓటు

మెదక్, ఏప్రిల్ 22 (నమస్తే తెలంగాణ): 40 శాతానికి పైగా వైకల్యం కలిగిన దివ్యాంగులు, 80 ఏండ్లకు పైబడిన ఓటర్లకు ఇంటి నుంచే ఓటు వేసే సౌకర్యం కల్పించినట్లు రిటర్నింగ్ అధికారి రాహుల్‌రాజ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 23తో దరఖాస్తు ఫారం-12 డి సమర్పించాల్సిన సమయం ముగియనుందని పేర్కొన్నారు. ఈ నెల 25 నుంచి వచ్చే నెల 7వ తేదీ వరకు ఓటర్ స్లిప్పుల పంపిణీ చేపట్టినట్లు వివరించారు. ఫారం -12(డి) ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి మాత్రమే ఓటింగ్ ఉంటుందని, మొదటి విడతగా మే 3 నుంచి 6 వరకు, రెండో విడత ఓటింగ్ 8న ప్రారంభమవుతుందని తెలిపారు. బీఎల్‌వో ఓటర్ స్లిప్‌ను స్వీకరించినందుకు రసీదుగా రిజిస్టర్‌లో ఆ వ్యక్తి సంతకం లేదా వేలిముద్రను తీసుకుంటారన్నారు.



అకాల వర్షానికి వెల్దుర్తి కొనుగోలు కేంద్రం వద్ద తడిసిన ధాన్యం

## అకాల వర్షానికి తడిసిన ధాన్యం


వెల్దుర్తి, ఏప్రిల్ 22: వెల్దుర్తి, మాసాయిపేట మండలాల్లోని పలు గ్రామాల్లో సోమవారం సాయంత్రం ఒక్కసారిగా కురిసిన అకాల వర్షానికి కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తడిసిపోయింది. ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతోపాటు భారీగా ఈదురు గాలులతో వర్షం వచ్చింది. దీంతో ఆరబోసిన ధాన్యం, వరి కుప్పలు, ధాన్యం బస్తాలను కాపాడుకోవడానికి రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అయినా ఫలితం లేక ఆరబోసిన ధాన్యంతోపాటు బస్తాలు, కుప్పలు పూర్తిగా తడిసిపోయాయి. ఇప్పటికే ధాన్యం తూకం లేకపోవడంతో రోజుల తరబడి వేచి చూస్తున్నామని, ఈ వర్షానికి ధాన్యం పూర్తిగా తడిసిపోవడంతో మరింత నష్టపోతామని రైతులు వాపోయారు.



వెల్దుర్తి కొనుగోలు కేంద్రం వద్ద తడిసిన ధాన్యం

### 108 సిబ్బందికి ప్రశంసా పత్రాలు

రామాయంపేట, ఏప్రిల్ 22: 108 వాహనంలో పనిచేసే సిబ్బందికి ప్రశంసా పత్రాలను 108 సంస్థ రీజినల్ మేనేజర్ ఖాలీద్, డైరెక్టర్ వెంకటేశ్ సోమవారం అందజేశారు. గతంలో రామాయంపేట బైపాస్ వద్ద ఓ వ్యక్తి బైక్‌తో పడిపోతే ఆ వ్యక్తి బ్యాగులోని రూ.4 లక్షల నగదును పోలీసులకు అప్పగించిన 108 సిబ్బంది డ్రైవర్ ఆసిఫ్, స్వామికి ప్రశంసా పత్రాలు అందజేసి, అభినందించారు. కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ మహేశ్‌కుమార్, సిబ్బంది ఉన్నారు.



సిబ్బందికి ప్రశంసా పత్రం అందజేస్తున్న సంస్థ రీజినల్ మేనేజర్ ఖాలీద్

### బాధిత కుటుంబానికి బీఆర్‌ఎస్ నేతల పరామర్శ

రామాయంపేట, ఏప్రిల్ 22: అనారోగ్యంతో మృతిచెందిన బొగ్గుల వీరేశం కుటుంబాన్ని పురపాలిక చైర్మన్ పల్లె జితేదర్‌గౌడ్, ఏఎంసీ మాజీ చైర్మన్ సరాఫ్ యాదగిరి, పీఏసీఎస్ చైర్మన్ బాదె చంద్రం సోమవారం పరామర్శించారు.

### మండల సర్వ సభ్య సమావేశం వాయిదా

పెద్దశంకరంపేట, ఏప్రిల్ 22: పెద్దశంకరంపేట ఎంపీ కార్యాలయంలో సభ్యుల కోరం లేకపోవడంతో సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేసినట్లు ఎంపీడీవో రఫీకున్నీసా తెలిపారు. సోమవారం ఉదయం 11 గంటలకు సమావేశం నిర్వహించాల్సి ఉండగా మధ్యాహ్నం 12 గంలకు కూడా సభ్యుల కోరం లేకపోవడంతో వాయిదా వేసినట్లు తెలిపారు. త్వరలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించే తేదీని ప్రకటిస్తామని పేర్కొన్నారు.

### శివాలయంలో సహస్ర ఘటాభిషేకం



లింగానికి అభిషేకం చేస్తున్న భక్తులు

రామాయంపేట, ఏప్రిల్ 22: రామాయంపేటలోని రాజరాజేశ్వర ఆలయంలో లింగానికి సోమవారం క్షీరాభిషేకం చేశారు. భక్తులు స్వామికి మంగళహారతులు, నైవేద్యాలు సమర్పించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

### నేడు హనుమాన్ జయంతి

మెదక్ మున్సిపాలిటీ, ఏప్రిల్ 22: పట్టణంలోని గోసంద్రం తీరాన వెలిసిన పంచముఖి ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం హనుమాన్ జయంతి నిర్వహిస్తున్నట్లు కాకులవరం మధుసూదనాచారి సోమవారం తెలిపారు.

### సెలవుల్లో పాఠశాలలు తెరవద్దు: ఎంఈవో

రామాయంపేట, ఏప్రిల్ 22: సెలవు రోజుల్లో ప్రైవేటు పాఠశాలల నిర్వాహకులు తమ బడులు తెరిచి ఉంచితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎంఈఓ నీలకంఠం తెలిపారు. సోమవారం రామాయంపేటలోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈనెల 24 నుంచి జూన్ 12వ తేదీ వరకు ప్రభుత్వం వేసవి సెలవులు ప్రకటించిందని, సెలవు దినాల్లో ప్రైవేటు పాఠశాలలు మూసి ఉంచాలన్నారు. తెరిస్తే విద్యాశాఖ చట్ట ప్రకారం పాఠశాల లైసెన్సు రద్దుతోపాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

### ఆర్థిక సాయం

చిలిపిచెడ్,ఏప్రిల్ 22: మండలంలోని అజ్జమర్రి గ్రామానికి చెందిన కూని పాపయ్య మృతి చెందాడు. ఆ కుటుంబానికి అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, ఎంపీటీసీ మల్లయ్య రూ.11,600 నగదును సోమవారం అందజేశారు.

### మెదక్ రూరల్ ఎస్సై, కానిస్టేబుల్ సస్పెన్షన్

మెదక్‌రూరల్, ఏప్రిల్ 22: ఇసుక ట్రాక్టర్ యాజమాని వద్ద డబ్బులు డిమాండ్ చేసిన వ్యవహారంలో ఏసీబీకి పట్టుబడిన మెదక్ రూరల్ ఎస్సై అమర్, కానిస్టేబుల్ బాసిత్‌ను సస్పెండ్ చేస్తూ అధికారులు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. రూరల్ పోలీస్టేషన్ పరిధిలో మార్చి 19న అవుసులపల్లికి చెందిన చంద్రం ఇసుక ట్రాక్టర్ వదిలిపెట్టేందుకు రూ.20 వేలు లంచం మాట్లాడుకుని, రూ.15 వేలు తీసుకున్నారు. మిగితా రూ.5వేలు ఇవ్వాలని కానిస్టేబుల్ (రైటర్) సురేందర్ డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించగా, వారు రైటర్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అధికారుల విచారణలో గతంలో ఎస్సై అమర్, మరో కానిస్టేబుల్ బాసిత్‌కు డబ్బులు ఇచ్చినట్లు కానిస్టేబుల్ సురేందర్ తెలిపాడు. ఈ విషయంలో పోలీస్‌స్టేషన్‌లో విచారించారు. రూ.15వేలను లంచంగా ఎస్సై అమర్, కానిస్టేబుల్ బాసిత్ తీసుకున్నట్లు రుజువైంది. దీంతో వారిని సస్పెండ్ చేస్తూ ఎస్పీ బాలస్వామి ఉత్వర్వులు జారీ చేశారు.

### పుస్తెమట్టెలు అందజేత

రామాయంపేట, ఏప్రిల్ 22: మండలంలోని దామరచెర్వు గిరిజన తండాలో లంబాడీ చిలికి బాయి- బాల్య నాయక్‌ల కూతురు వివాహానికి హైదరాబాద్ ప్రైవేటు డాక్టర్ మోహన్‌నాయక్ హాజరై పుస్తెమట్టెలు అందజేశారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**LAND FOR SALE**

★గజ్వేల్ టౌన్ మెయిన్ రోడ్డు, SBI దగ్గర, 161 చ.గ. ఇంటి స్థలం అమ్మబడును. సంప్ర: 8143366630, 9989554915
NT-5273

**LOST**

★నేను కందుల అంజయ్య S/o కొండయ్య, R/o బొల్లారం జిన్నారం మండల్ సంగారెడ్డి డిస్ట్రిక్ట్ నా ఒరిజినల్ డాక్యుమెంట్ నెంబర్ 942/2005 నేను బొల్లారం నుండి సంగారెడ్డి ప్రయాణిస్తున్న సమయంలో నా ఒరిజినల్ డాక్యుమెంట్లు పోగొట్టుకున్నాను ఎవరికైనా దొరికినచో నన్ను సంప్రదించగలరు: 9000944481.
NT-311992

**DOCUMENT LOST**

M/s. SUPADHA DEVELOPERS PRIVATE LIMITED, office located at Plots Nos. 159 to 162, Gachibowli, Serilingampally (M), Rangareddy (D), T.S-500032., Represented by Director Sri. K.Krishna Chaitanya, S/o. K.Brahmaiah, has lost the original link document Registered Sale Deed bearing No. 26703/06, Dated: 13-11-2006, while travelling on motor cycle from Khairatabad to Sangareddy. If anybody found please Contact: 9618082599

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.